

పైప్‌లైన్ పగిలి వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

## వృథాగా మిషన్ భగీరథ నీరు..

మిషన్ భగీరథ పైప్‌లైన్ పగలడంతో మంచిర్యాల పట్టణంలోని రాం చెరువు పార్క్ వద్ద బుధవారం సుమారు రెండు మూడు గంటల పాటు తాగునీరు వృథాగా రోడ్డుపై ప్రవహించింది. ఓ వైపు తాగు నీటి ఎద్దడితో సతమతమౌతుంటే మరోవైపు పర్యవేక్షణ లోపంతో పైప్‌లైన్ లీకే నీరంతా వృథాగా పోవడంతో ప్రజలు మరింత ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకొని పైపుల లీకేజీని అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

- మంచిర్యాల స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఏప్రిల్ 30

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

- కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 30 : నిషేధిత, నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే సంబంధిత దుకాణా యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే హెచ్చరించారు. కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు, విత్తనాల విక్రయ డీలర్లతో వానాకాలం సంసిద్ధత, నిషేధిత పత్తి విత్తనాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు వానాకాలం సీజన్ కోసం జిల్లాలో 70 శాతం పత్తి సాగు చేసుకుంటున్నందున నకిలీ విత్తనాలు విక్రయించరాదని, నిబంధనలు ఉల్లంఘించి విక్రయించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. డివిజన్ వ్యవసాయ అధికారి మనోహర్, పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

**బసవేశ్వర చరిత్ర భావితరాలకు అందించాలి**

హైందవ మతాన్ని సంస్కరించిన బసవేశ్వరుడి చరిత్ర భావితరాలకు అందించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వర జయంతి వేడుకలకు అదనపు కలెక్టర్‌తో కలిసి హాజరయ్యారు. బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు అలీబిన్ అహ్మద్, వెనుకబడిన తరగతుల సంఘాల నాయకులు సతీశ్ కుమార్, గిరీశ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# ‘పది’లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

హాజీపూర్, ఏప్రిల్ 30 : హాజీపూర్ మండలం సబ్బపల్లి జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని సీహెచ్ త్రిలోక్య 560 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. ఈ పాఠశాలలో 98 శాతం, ముల్కల్ల ప్రభుత్వ పాఠశాలలో 97 శాతం నమోదవగా, చిప్పకుర్తి సాగరిక 528 మార్కులు, డీ వెన్నెల 512 మార్కులు, సీహెచ్ వర్ష 505 మార్కులను సాధించారు. దొరబండ ప్రభుత్వ పాఠశాల ఇంగ్లిష్ మీడియంలో 100 శాతం, తెలుగు మీడియంలో 91 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 30 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పీవీటీజీలో 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కారం భద్రయ్య తెలిపారు. విష్ణువర్ధన్ 519 మార్కులతో టాపర్‌గా నిలిచినట్లు పేర్కొన్నారు. ఎంజేపీ బాలికల పాఠశాలలో 98 శాతం ఉత్తీర్ణత సాధించగా, లిఖిత 556 మార్కులతో టాపర్‌గా నిలిచింది. బాలుర పాఠశాలలో 98 శాతం ఉత్తీర్ణత సాధించగా, వరుణ్ 561 మార్కులతో టాప్‌గా నిలిచాడు.

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 30 : నస్పూర్ కేజీబీవీలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ మౌనిక తెలిపారు. తీగల్‌పహాడ్ జడ్పీ పాఠశాల తెలుగుమీడియంలో 87.., ఇంగ్లిష్ మీడియంలో 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్‌ఎం రామన్న తెలిపారు.

కాసిపేట, ఏప్రిల్ 30 : కాసిపేట మండలంలో 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో ముక్తవరం వెంకటేశ్వర్లు తెలిపారు. కాసిపేట, దేవాపూర్, ధర్మరావుపేట జడ్పీహెచ్‌ఎస్, మల్కేపల్లి, రేగులగూడ ఆశ్రమం, ఆదర్శ, కాసిపేట గురుకుల, దేవాపూర్ డీఏవీ పాఠశాలల్లో 100.., లంబాడీతండా(ఎస్) జడ్పీహెచ్‌ఎస్ 83.., ముత్యంపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో 92.., దేవాపూర్ ఆశ్రమ పాఠశాలలో 97.., కేజీబీవీలో 95 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు పేర్కొన్నారు. కాసిపేట మండలం సోమగూడెంకు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, తాజా మాజీ ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్ కూతురు కొండబత్తుల వినూత్న 585 మార్కులతో జిల్లా 3వ ర్యాంక్ సాధించింది. కాగా, బీఆర్‌ఎస్ నాయకులు ఆమెను సన్మానించారు. మాజీ జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ బోయిని తిరుపతి యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు నవీన్ పాల్గొన్నారు.

తాండూర్, ఏప్రిల్ 30 : తాండూర్ ఎంజేపీ గురుకులం విద్యార్థి సీహెచ్ హర్షవర్ధన్ 583 మార్కులతో మండల టాపర్‌గా, విద్యాభారతి హైస్కూల్ విద్యార్థి లక్ష్మణరావు 568 మార్కులతతో ద్వితీయ.., అచ్చలాపూర్ జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని పూజిత 567 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ఎంఈవో ఎస్ మల్లేశం అభినందించారు.

కాగజ్‌నగర్, ఏప్రిల్ 30 : కాగజ్‌నగర్ మండలంలో 63 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈవో ప్రభాకర్ తెలిపారు. కేజీబీవీలో 89 శాతం.., గజ్జిగూడ జడ్పీ సెకండరీ పాఠశాలలో 80.., పెట్రోల్ పంప్ ఏరియా జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థి రింష తబస్సుం 551 మార్కులతో మండల టాపర్‌గా, కేజీబీవి విద్యార్థి షేండే నందిని 527 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు.

జన్నారం, ఏప్రిల్ 30 : కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి రాథోడ్ యోగేశ్వర్ 582 జిల్లాస్థాయి టాపర్‌గా నిలిచినట్లు ఎంఈవో నడిమెట్ల విజయ్‌కుమార్ తెలిపారు.

మందమర్రి రూరల్, ఏప్రిల్ 30 : మందమర్రి మోడల్ స్కూల్‌లో 95 శాతం, కేజీబీవీలో 97.., పొన్నారం జడ్పీహెచ్‌ఎస్‌లో 100 శాతం ఫలితాలు సాధించాయి. మోడల్ స్కూల్‌లో సిరి 566, అశ్విత్ తేజ 559, అక్షర దీపిక 559 మార్కులు సాధించారు.

రెబ్బెన, ఏప్రిల్ 30 : రెబ్బెన మండలంలో 88శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈవో వెంకటేశ్వర్ తెలిపారు. రెబ్బెన జడ్పీ హైస్కూల్ విద్యార్థి గుర్లే విగ్నేశ్ 545 మార్కులు వచ్చినట్లు పేర్కొన్నారు.

కెరమెరి, ఏప్రిల్ 30 : కెరమెరి పాఠశాలలో 99 శాతం, గోయగాం జడ్పీ ఉన్నత, ఝరీ ఉర్దూ మీడియం, కేజీబీవీతో పాటు, మోడి ఆశ్రమోన్నత, హట్టి, రాంజీగూడ, అనార్‌పల్లిలో పాఠశాల్లో 100 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

నెన్నెల, ఏప్రిల్ 30 : నెన్నెల మండలంలో 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో చంద్రశేఖర రెడ్డి తెలిపారు. నెన్నెల జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన గంగిశెట్టి అశ్రిత 536 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. కుశ్నపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత నమోదయినట్లు వివరించారు.

కౌటాల, ఏప్రిల్ 30 : కౌటాల మండలం బోదంపల్లి జడ్పీ పాఠశాలలో 84.6 శాతం, కౌటాల జడ్పీలో 73.6, గుండాయిపేట జడ్పీలో 61, ముత్తంపేట జడ్పీలో 88.4, కేజీబీవీలో 89, ఆశ్రమ పాఠశాల మొగడ్‌ధగడ్‌లో 88 శాతం ఉత్తీర్ణతలు సాదించారు. ఎంఈవో గావుడే హన్మంతు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తదిరులు అభినందించారు.

దహెగాం,ఏప్రిల్31 : దహెగాం కేజీబీవీ విద్యార్థిని మరిశెట్టి అంజలి 531, చిన్నరాస్పల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి తుమ్మిడ అజయ్‌కుమార్ 531 మండల టాపర్లుగా.., చిన్నరాస్పల్లి పాఠశాల విద్యార్థి పాలె కార్తిక్ 530 ద్వితీయ స్థానంలో నిలిచారు. కేజీబీవీలో 87 శాతం, చిన్నరాస్పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 98, బీబ్రా జడ్పీ ఉన్నత పాఠశాలలో 86, కొంచవెల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 87 శాతం, ఇట్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో 98, కల్వాడ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 87, దహెగాం ప్రభుత ఉన్నత పాఠశాలలో 87 శాతం ఉత్తీర్ణత సాధించారు.

కోటపల్లి, ఏప్రిల్ 30 : కోటపల్లి మండలంలో 97.54 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కోటపల్లి మోడల్ స్కూల్‌లో 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, మండల టాపర్లుగా మోడల్ స్కూల్ విద్యార్థులు పూరెళ్ల అంజలి (568), రెండో స్థానంలో అశ్విత్ 545 నిలిచాడు. కోటపల్లి కేజీబీవీ, సిర్సా, పారుపల్లి, మల్లంపేట జడ్పీహెచ్‌ఎస్‌లలో 100 శాతం.., కోటపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో 94.., అన్నారం జడ్పీహెచ్‌ఎస్‌లో 88, నక్కలపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో 60, దేవులవాడ జడ్పీహెచ్‌ఎస్‌లో 97, ఆశ్రమ పాఠశాలలో 95 శాతం ఉత్తీర్ణత సాధించారు.

వేమనపల్లి, ఏప్రిల్ 30 : వేమనపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థి కామెర అంజన్న 539 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు. వేమనపల్లి ఉన్నత, కేజీబీవీ, నీల్వాయి జడ్పీ హెచ్‌ఎస్ పాఠశాల్లో వంద శాతం ఫలితాలు సాధించినట్లు ఎంఈవో శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

కన్నెపల్లి, ఏప్రిల్ 30 : కన్నెపల్లి కేజీబీవీ విద్యార్థిని సంకీర్తన 525 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. కన్నెపల్లి జడ్పీ, బొగుడగూడ, జన్కాపూర్‌లోని మేరీమాత పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్‌ఎంలు తెలిపారు.

పెంచికల్‌పేట్, ఏప్రిల్ 30 : పెంచికల్‌పేట్ కేజీబీవీలో 97 శాతం.., జడ్పీహెచ్‌ఎస్‌లో 89.., చెడువాయి జడ్పీహెచ్‌ఎస్‌లో 88.., కమ్మర్గాం ఆశ్రమ పాఠశాలలో 100.., ఎల్లూరు ఆశ్రమ పాఠశాలలో 56 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈవో రమేశ్ బాబు తెలిపారు. కేజీవీకి చెందిన పీ అంజలి 506 మార్కులు, ఎన్ శ్రావ్య 501 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు.

లక్షెట్టిపేట, ఏప్రిల్ 30 : లక్షెట్టిపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 100 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ప్రిన్సిపాల్ రమా కళ్యాణి తెలిపారు. టాపర్‌గా గొల్ల శృతిక 563.., అక్కల సాయి త్రినిత 561తో రెండో స్థానం, ఉప్పు వైష్ణవి 557 మూడో స్థానం సాధించారు.



రైస్ మిల్లును తనిఖీ చేస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

## త్వరగా ధాన్యం అన్‌లోడ్ చేయాలి

లక్షెట్టిపేట, ఏప్రిల్ 30 : వరి ధాన్యానికి కేటాయించిన రైస్ మిల్లుల యజమాన్యాలు త్వరితగతిన అన్‌లోడింగ్ చేసుకోవాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మండలంలోని రైస్ మిల్లులను బుధవారం అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్‌తో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం ద్వారా నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, ట్యాగింగ్ చేసిన రైస్ మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత యాజమాన్యాలు ఆలస్యం చేయకుండా అన్‌లోడింగ్ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో లక్షెట్టిపేట తహసీల్దార్ దిలీప్ కుమార్, రైస్ మిల్లుల యాజమాన్యాలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**ఆర్‌వోఆర్ చట్టాన్ని తెలుసుకోవాలి**

హాజీపూర్, ఏప్రిల్ 30 : భూభారతి నూతన ఆర్‌వోఆర్ చట్టం, అందులో పొందుపర్చిన అంశాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్ (షాదీఖానా)లో బుధవారం భూ భారతిపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్, మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్ రావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు అనిత, తహసీల్దార్ రఫతుల్లాతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల శాతాన్ని తగ్గించాలి



మాట్లాడుతున్న రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 30 : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. నెలవారీ సమీక్షలో భాగంగా బుధవారం రామగుండం పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. జోన్లవారీగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్తుల అరెస్ట్, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రేవ్, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం తీసుకున్న చర్యలపై స్టేషన్లవారిగా సమీక్షించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్ సేఫ్టీ విభాగంతో కలిసి పనిచేయాలన్నారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు, కారణాలపై విశ్లేషణ చేసి చర్యలు చేపట్టాలని సూచించారు. సీసీటీఎన్‌ఎస్ 2 ఓ పై అవగాహన కల్పించారు. మంచిర్యాల, పెద్దపల్లి డీసీపీలు భాస్కర్, కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, మంచిర్యాల, పెద్దపల్లి, జైపూర్, బెల్లంపల్లి ఏసీపీలు ఆర్ ప్రకాశ్, కృష్ణ, వెంకటేశ్వర్లు, రవి కుమార్ ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, సీఐ, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 30 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా గురువారం నుంచి మే 31వ తేదీ వరకు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించేందుకు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు.

## శ్రీరాంపూర్‌లో 93 శాతం బొగ్గు ఉత్పత్తి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 30 : శ్రీరాంపూర్ ఏరియా 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్‌లో 93 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం శ్రీనివాస్ తెలిపారు. బుధవారం జీఎం కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. గతేడాది కంటే అదనంగా 1.17 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించినట్లు చెప్పారు. ఆర్కే-5లో 90 శాతం, ఆర్కే-6లో 102, ఆర్కే-7లో 74, ఆర్కే న్యూటెక్‌లో 105, ఎస్సార్పీ-1లో 78, ఎస్సార్పీ-3లో 77, ఐకే-1ఏలో 76, ఎస్సార్పీ ఓసీపీలో 126, ఐకే ఓసీలో 28 శాతం ఉత్పత్తి సాధించినట్లు వివరించారు. కాగా, సింగరేణి వ్యాప్తంగా 95 శాతం ఉత్పత్తి జరిగిందని, మొదటి స్థానంలో ఆర్జీ-2 ఏరియా (219 శాతం) నిలిచిందన్నారు. డీవైజీఎం అరవిందరావు, ఐఈడీ ఎస్ఈ కిరణ్‌కుమార్, పీఎం కాంతారావు పాల్గొన్నారు.

**మందమర్రిలో 70 శాతం..**

మందమర్రి, ఏప్రిల్ 30 : మందమర్రి ఏరియాలో 2,21,600 టన్నులకు గాను 1,55,276 లక్షల టన్నుల (70 శాతం) ఉత్పత్తి సాధించినట్లు జీఎం దేవేందర్ తెలిపారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో వివరాలు వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 27.08 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించినట్లు చెప్పారు. ఓసీలో తిరిగి ఉత్పత్తి ప్రారంభించాల్సి ఉందని, అందుకు ఓసీ పరిధిలోని 326 ఎకరాల అటవీ శాఖ భూమిలో అనుమతుల కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నీటి బింధువు జల సింధువు పథకం కింద బెల్లంపల్లిలో రెండు, రామకృష్ణాపూర్‌లో రెండు, మందమర్రిలో ఒక నూతన చెరువులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎస్‌వోటూ జీఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఇంజినీర్ వెంకటరమణ, డీజీఎం ఐఈడీ రాజన్న, డీజీఎం ఆర్‌వీఎస్‌ఆర్‌కే ప్రసాద్, డీవైపీఎం మైత్రేయబంధు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతం చేయాలి

నస్పూర్, ఏప్రిల్ 30 : నస్పూర్‌లోని కేజీబీవీలో 3 నుంచి జరిగే సమ్మర్ క్యాంపులను విజయవంతం చేయాలని మంచిర్యాల డీఈవో యాదయ్య పేర్కొన్నారు. జిల్లా డీసీఈబీ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. సమ్మర్ క్యాంపును విజయవంతంగా నిర్వహించాలన్నారు. ప్రతి కేజీబీవీ నుంచి విద్యార్థులను పంపించాలన్నారు. పెయింటింగ్, డ్యాన్స్, స్పోకెన్ ఇంగ్లిష్, కంప్యూటర్ మెలకువలు, ఆటలు, యోగాలో శిక్షణ ఉంటుందని తెలిపారు. సెక్టోరియల్ అధికారులు యశోదర, చౌదరి, సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

## 4న ఉచిత మెగా మెడికల్ క్యాంప్

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 30 : నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఈ నెల 4న కరీంనగర్ రెనే దవాఖాన సౌజన్యంతో ఉచిత మెగా మల్టీస్పెషాలిటీ మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు దవాఖాన జనరల్ మేనేజర్ బంగారు పవన్‌ప్రసాద్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు భూపతి రవి తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో బుధవారం సంబంధిత వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. క్యాంపు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు, కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్, శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ హాజరవుతారని పేర్కొన్నారు. ఈ శిబిరంలో 10 రకాల జబ్బులకు ఉచితంగా పరీక్షలు చేసి, మందులు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. రెనే దవాఖాన ఎగ్జిక్యూటివ్ అభిలాష్‌రెడ్డి, మంచిర్యాల మెడిలైఫ్ వైద్యులు కౌటం కుమారస్వామి, ప్రతినిధులు శంకర్, క్యాంప్ కోఆర్డినేటర్ పుల్లూరి సుధాకర్, ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షులు భాస్కరి రాజేశం, క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ కోడం రవికుమార్, సంయుక్త కార్యదర్శి వేల్పుల మల్లేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి క్యాతం రాజేశ్, కోశాధికారి నారాయణరెడ్డి, కార్యవర్గ సభ్యులు తలారి సమ్మయ్య, సభ్యులు రాజ్‌కుమార్, నరేందర్, ఏబీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రకు బస్సు ప్రారంభం

కౌటాల, ఏప్రిల్ 30 : సిర్పూర్ మండల కేంద్రం నుంచి మహారాష్ట్రలోని రాజూరాకు మహారాష్ట్ర ఆర్టీసీ బస్సు బుధవారం నుంచి పునఃప్రారంభమైంది. గతంలో అనివార్య కారణాల వల్ల రద్దవగా, తిరిగి ప్రారంభించినట్లు సిబ్బంది తెలిపారు. ఈ బస్సు ప్రతి రోజూ ఉదయం 11, సాయంత్రం 5 గంటలకు రెండు ట్రిప్పులు రానున్నట్లు పేర్కొన్నారు. కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూర్ మండలాల నుంచి రాజూరా, బల్లార్షా, చంద్రాపూర్‌కు నిత్యం ప్రయాణికులు వెళ్లివస్తుంటారు. కౌటాల నుంచి బస్సు సౌకర్యం కల్పిస్తే అందరికీ అనువుగా ఉంటుందని కోరుతున్నారు. ఇప్పటికే కాగజ్‌నగర్-కౌటాల, గూడెం మీదుగా మహారాష్ట్రలోని అహెరి వరకు బస్సు సౌకర్యం ఉండగా, అది చాలా మంది ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంది.

## ఆర్టీసీ డీఎంగా శ్రీనివాసులు

మంచిర్యాలటౌన్, ఏప్రిల్ 30 : మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్‌గా టీ శ్రీనివాసులు నియమితులయ్యారు. వరంగల్ 1 డిపోలో అసిస్టెంట్ ఇంజినీర్ (మెకానికల్)గా పనిచేసిన ఆయనకు ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఇక్కడ డీఎంగా పోస్టింగ్ ఇచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్ జనార్దన్ బుధవారం విరమణ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్లలో అక్రమాలు

- బీఆర్‌ఎస్, బీజేపీ నాయకుల ఆరోపణ



ఏఈ ఇసాక్‌ను నిలదీస్తున్న బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు

మందమర్రిరూరల్, ఏప్రిల్ 30 : మందమర్రి మండలం చిర్రకుంటలో ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయని బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు ఆరోపించారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల విచారణ అధికారి, మండల పంచాయతీరాజ్ ఏఈ ఎండీ ఇసాక్‌ను నిలదీశారు. అనర్హులకు ఇండ్లు మంజూరు చేశారని ఆరోపించారు. వాటిని వెంటనే రద్దు చేసి పూర్తిస్థాయి విచారణ జరిపి అర్హులకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు బొలిశెట్టి రాంచందర్, దేవరనేని సంజీవరావు, దుర్గం మల్లేశ్, ఎనగందుల చిరంజీవి పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు నిర్వహించాలి

- పంచాయతీ రాజ్ డైరెక్టర్ సృజన

హాజీపూర్, ఏప్రిల్ 30 : మంచిర్యాల జిల్లాలోని ప్రతి గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని పంచాయతీ రాజ్ డైరెక్టర్ సృజన అన్నారు. జిల్లా పంచాయతీ అధికారులతో బుధవారం గూగుల్ మీట్ నిర్వహించారు. గ్రామాల్లో సేకరించిన తడి, పొడి చెత్తను సెగ్రిగేషన్ షెడ్‌కు తరలించి, వేరు చేయాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో కార్యదర్శులు భాగస్వాములై, విజయవంతం చేయాలని సూచించారు. ఇంకుడు గుంతల అవసరాన్ని గుర్తించి, వెంటనే నిర్మాణాలు చేపట్టాలని డీపీవో వెంకటేశ్వర్ రావుతో పాటు, ఇతర పంచాయతీ అధికారులకు సూచించారు. బెల్లంపల్లి ఇన్‌చార్జి డీఎల్పీవో సఫ్దర్ అలీ, చెన్నూర్, జైపూర్ మండలాల పంచాయతీ అధికారు అజ్మత్ అలీ, శ్రీపతి బాపురావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## 3న మంచిర్యాల బంద్

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 30 : జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ 3వ తేదీన మంచిర్యాల పట్టణంలో బంద్ పాటిస్తున్నట్లు, ఐబీ చౌరస్తా నుంచి బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు హిందూ సంఘాల ఐక్య వేదిక నాయకులు తెలిపారు. పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో బుధవారం సంబంధిత పోస్టర్ విడుదల చేశారు. బంద్‌కు మద్దతుగా చాంబర్ ఆఫ్ కామర్స్, టీపీఎస్, భవన నిర్మాణ కార్మిక సంఘం, పేయింటర్స్, ఎలక్ట్రీషియన్స్ అసోసియేషన్స్, బీసీ సమాజ్ సంఘం, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాలు సంఘీభావంగా బంద్, ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఆర్‌ఎస్‌ఎస్ నగర కార్యవాహ పార్వతల నర్సయ్య, సహకార్యవాహ బాపూజీ, హిందూ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు కర్ణకంటి రవీందర్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం



శ్రీరాంపూర్ : రాజేంద్రప్రసాద్‌ను సన్మానిస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, ఏప్రిల్ 30 : శ్రీరాంపూర్ ఏరియాలోని ఓసీపీలో హెడ్ఓవర్‌మన్ డీ రాజేంద్రప్రసాద్, ఈపీ హెల్పర్ కుదేరే రాజయ్యను బుధవారం ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మోతె లచ్చన్న, టీబీజీకేఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బండి రమేశ్, పిట్ కార్యదర్శి సుధాకర్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, మాజీ కౌన్సిలర్ వంగ తిరుపతి, నాయకులు గడ్డం మహిపాల్‌రెడ్డి సన్మానించారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా రక్షణాధికారి శ్రీధర్‌రావును జీఎం శ్రీనివాస్ సన్మానించారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, పీవో ఏవీ రెడ్డి, డీవైజీఎంలు అరవిందరావు, ఆనంద్‌కుమార్, ఎస్ఈ కిరణ్‌కుమార్, ఎన్విరాన్‌మెంట్ అధికారి హనుమాన్‌గౌడ్, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే సీహెచ్‌పీలో సీవోపీ రాజమధునయ్యను అధికారులు, టీబీజీకేఎస్ కేంద్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, కేంద్ర కార్యదర్శి పానుగంటి సత్తయ్య, నాయకులు పొగాకు రమేశ్, వెంగల కుమారస్వామి, బుస్స రమేశ్, గడ్డం మల్లన్న, వెంకట్‌రెడ్డి, ఓదేలు, రాజ్‌కుమార్, శ్రీనివాసచారి సన్మానించారు.

**రీజియన్ సెఫ్టీ గుప్తాకు సన్మానం..**

రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కేహెచ్ఎన్ గుప్తా విరమణ పొందనుండగా, శ్రీరాంపూర్ ఏరియా జీఎం శ్రీనివాస్ జీఎం ఆఫీస్‌లో ఘనంగా సన్మానించారు. ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షులు కే వెంకటేశ్వర్‌రెడ్డి, ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి, డీవైజీఎం అరవింద రావు, ఏజెంట్ వెంకటేశ్వర్లు, ఇందారం ఓసీపీ ఇంజినీర్ రామకృష్ణరావు, ఎస్ఈ కిరణ్ కుమార్, వివిధ గనుల మేనేజర్లు పాల్గొన్నారు.

జైపూర్, ఏప్రిల్ 30 : జైపూర్ ఎస్టీపీపీ సివిల్ ఏజీఎం కేఎస్ఎన్ ప్రసాద్ విరమణ పొందుతుండగా, ఎస్టీపీపీ ఈడీ చిరంజీవితో పాటు, ఇతర అధికారులు సన్మానించారు. ప్రసాద్ సింగరేణిలో వివిధ హోదాల్లో పనిచేసి, సంస్థకు అనేక రకాల సేవలందించినట్లు తెలిపారు. చీఫ్ ఆఫ్ ఓఅండ్ఎం జైన్‌సింగ్, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, సీఎంవోఏఐ బ్రాంచ్ అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, డీజీఎం సివిల్ అజజుల్లా ఖాన్, 800 మెగావాట్ల కో ఆర్డినేటర్ వేణుగోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు. శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఇందారంఖని 1ఏ గనిలో విరమణ పొందుతున్న నజీరుద్దీన్ (ఫిట్టర్), నర్సింహారెడ్డి (ఎలక్ట్రీషియన్)ను టీబీజీకేఎస్ నాయకులు, తోటి కార్మికులు సన్మానించారు. నాయకులు గడ్డం మల్లన్న, మాదారపు రామారావు, మర్రి శ్యామ్, జిట్ట వేణుగోపాల్, తూముల మహేందర్, జీ సతీశ్, జూపాక విజయ్, ఎం రవి, దుర్గా ప్రసాద్, సీహెచ్ సతీశ్, పీ రాజిరెడ్డి, శ్రీరాంప్రసాద్, కమల్ పాల్గొన్నారు.

## మందుబాబులకు శిక్ష

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 30 : మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఇటీవల కాలంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 12 మందికి మంచిర్యాల సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నిరోష బుధవారం వినూత్న శిక్ష విధించారని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐ సత్యనారాయణ తెలిపారు. ఐదుగురికి కమ్యూనిటీ సర్వీస్ పనిష్మెంట్ కింద 4 రోజుల పాటు (2 నుంచి 5వ తేదీ వరకు) మంచిర్యాల ప్రభుత్వ దవాఖాన శుభ్రం చేయాలని, మరో ఏడుగురికి రూ.16 వేల జరిమానా విధించినట్లు సీఐ వెల్లడించారు.

## కలప తరలిస్తున్న ఒకరి రిమాండ్

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 30 : అక్రమంగా టేకు కలప తరలిస్తున్న ఐబీ తాండూర్‌కు చెందిన ఏలేశ్వరం తిరుపతికి 14 రోజుల రిమాండ్ విధిస్తూ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్జి ఎంవీ రమేశ్ ఉత్తర్వులు జారీ చేశారని తిర్యాణి అటవీ క్షేత్ర అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఆసిఫాబాద్ మండలం కోసర నుంచి ఆసిఫాబాద్ మీదుగా ఐబీ తాండూర్‌కు కారులో అక్రమంగా టేకు కలప తరలిస్తున్న తిరుపతిని తాండూర్ వద్ద పట్టుకున్నారు. 17 దుంగలు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతిని అదుపులోకి తీసుకొని విచారించగా, ఐబీలో వైభవ్ టింబర్ డిపో ఉన్నట్లు, కోసర గ్రామానికి చెందిన అజ్మీరా గణపతి నుంచి కలప తరలిస్తానని అంగీకరించినట్లు అటవీ అధికారి తెలిపారు. అజ్మీరా గణపతి పరారీలో ఉన్నట్లు తెలిపారు. డిప్యూటీ రేంజ్ అధికారి ఇక్బాల్ మోహినుద్దీన్, సెక్షన్ అధికారులు విజయప్రకాశ్, మహేందర్, బీట్ అధికారులు అనిల్, ప్రకాశ్, శ్రీకాంత్, సాధిక్ పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఒకరి మృతి

మంచిర్యాల అర్బన్/భీమారం, ఏప్రిల్ 30 : భీమారం మండలం మాదన్నగూడంకు చెందిన రామల్ల సాగర్ (29) బుధవారం మంచిర్యాలలో గుండెపోటుతో మృతిచెందాడని మంచిర్యాల పట్టణ ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సాగర్ మూడు నెలల క్రితం సీఆర్పీఎఫ్‌లో కుక్‌గా ఉద్యోగం పొందాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూర్‌లో ట్రెయినింగ్‌కు వెళ్లాడు. అక్కడ కాలికి గాయమవగా, నాలుగు రోజుల క్రితం ఇంటికి వచ్చాడు. బుధవారం ఉదయం తమ బంధువు వివాహం ఉండగా, శ్రీకాంత్ అనే వ్యక్తితో మంచిర్యాల వెళ్లాడు. హైలైఫ్ హోటల్‌లో టిఫిన్ చేస్తుండగా హఠాత్తుగా కుప్పకూలాడు. అదే సమయంలో భార్య ఫోన్ చేయగా, అపస్మారక స్థితిలో ఉన్నాడని వేరేవారు ఫోన్ లిఫ్ట్ చేసి సమాధానం చెప్పారు. అక్కడికి వెళ్లిన కుటుంబ సభ్యులు దవాఖానకు తీసుకెళ్లగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి గట్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నీటికుంటకు ‘బలరామ జలది’ నామకరణం

జైపూర్, ఏప్రిల్ 30 : శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఇందారంఖని 1ఏ గనిపై నిర్మిస్తున్న నీటికుంటకు బుధవారం ‘బలరామ జలది’గా ఏరియా జీఎం శ్రీనివాస్ నామకరణం చేశారు. సీఎండీ బలరాం ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా గనులపై నీటి కుంటలు నిర్మిస్తున్నారు. ఇందారంఖని 1ఏ గనిపై 0.55 హెక్టార్లలో కుంట నిర్మిస్తుండగా, 33 లక్షల గ్యాలన్ల నీటిని నిల్వ చేయవచ్చని అధికారులు తెలిపారు. పీవో వెంకటేశ్వర్‌రెడ్డి, డీజీఎం సివిల్ ఆనంద్‌కుమార్, గని మేనేజర్ రవి కుమార్, గని పీవో రామకృష్ణ, ఎన్విరాన్‌మెంటల్ అధికారి హనుమాగౌడ్, రక్షణ అధికారి సతీశ్ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

దండేపల్లి, ఏప్రిల్ 30 : వెల్గనూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కంద్రపు నరేశ్ తండ్రి మల్లేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. వారి కుటుంబానికి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ కుమార్ అండగా నిలిచారు. రూ.5 వేలు అందజేశారు. పీఏసీఎస్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్, మాజీ సర్పంచ్ అక్కల బుచ్చన్న, మేంగని మహేశ్, అక్కల ఏసన్న, నానవేని హరీశ్, గడ్డం స్వామి, ఐలయ్య, శ్రీనివాస్, మహేశ్, మైపాల్, అనిల్, సత్తన్న, సంతోష్, అజయ్ పాల్గొన్నారు.

## పెసా గ్రామ సభలతో ఎంపిక చేయాలి

కాసిపేట, ఏప్రిల్ 30 : ఏజన్సీ పాంతంలో పెసా యాక్ట్ ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పీసా గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్‌కు వినతిపత్రం అందించారు. జిల్లా గౌరవాధ్యక్షుడు పెంద్రం హన్మంతు, మండలాధ్యక్షుడు సంద్ర భూమన్న, ప్రధాన కార్యదర్శి కుర్సింగ తిరుపతి, సిడాం గణపతి తదితరులు పాల్గొన్నారు.

## జేఏసీ పోరాటాలకు టీబీజీకేఎస్ మద్దతు

రెబ్బెన, ఏప్రిల్ 30 : కాంట్రాక్టు కార్మికుల జీతాల పెంపునకై జేఏసీ ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు టీబీజీకేఎస్ మద్దతు ఉంటుందని బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు అన్నారు. గోలేటిలో బుధవారం ఆయన మాట్లాడారు. చాలా కాలం నుంచి కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెరుగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు గానీ, జీవో నంబర్ 22 ప్రకారం నెలకు రూ.25 వేలకు తగ్గకుండా మే డే సందర్భంగా ప్రకటన చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా కార్యదర్శి మారిన వెంకటేశ్వర్లు, కేంద్ర కమిటీ సభ్యుడు మాంతు సమ్మయ్య ఉన్నారు.

## సభా స్థలికి భూమిపూజ

రెబ్బెన, ఏప్రిల్ 30 : రెబ్బెన మండలం కాగజ్‌నగర్ క్రాస్ రోడ్‌లో మే 5వ తేదీన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ బహిరంగ సభా స్థలిలో బుధవారం భూమిపూజ నిర్వహించినట్లు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీశ్‌బాబు తెలిపారు. జాతీయ రహదారి 363 ప్రారంభోత్సవం కోసం కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరవనున్నట్లు పేర్కొనారు. జాతీయ రహదారుల సంస్థ అధికారులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు ఉన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 30 : క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి రామకృష్ణాపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక జాబితాను మున్సిపల్ కార్యాలయ నోటీస్ బోర్డుపై బుధవారం ప్రదర్శించినట్లు కమిషనర్ గద్దె రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను కలెక్టర్ ఆదేశాల మేరకు మందమర్రి రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారణ చేసి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. నిర్మాణం పూర్తయి పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్న 236 ఇండ్లకు మాత్రమే ప్రస్తుతం ‘లక్కీడ్రా’ ద్వారా ఎంపిక ఉంటుందని తెలిపారు. అభ్యంతరాల స్వీకరణకు మున్సిపల్ కార్యాలయంలో ‘హెల్ప్ డెస్క్’ ఏర్పాటు చేశామని, మే 1వ తేదీలోగా లిఖితపూర్వకంగా సమర్పించాలని సూచించారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వేమనపల్లి, ఏప్రిల్ 30 : మండలంలోని జిల్లెడ, నాగారం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను బుధవారం వెలుగు సీసీ శ్రీధర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఏ మధునయ్య, రైతులు పాల్గొన్నారు.